

ప్రజా న్యూస్

— నెటవర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 186,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,మంగళవారం, తేదీ : 10-11-2026

PUBLISHED BY HYDERABAD : Circulation Areas:TELANGANA & ANDHRA PRADESH

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. ఏపీ, తెలంగాణలో వర్షాలు!



ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం

తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన


తెలంగాణలో క్రమంగా పెరుగుతున్న చలి తీవ్రత, పడిపోతున్న ఉష్ణోగ్రతలు

కోస్తాంధ్ర, రాయలసీమలో ఉరుములతో కూడిన వర్షాలు!

గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం

అమరావతి: బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. నవంబర్ 13న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఇది ఏర్పడవచ్చని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, యానాం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. మరోవైపు, మిగతా..2లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం: బండి సంజయ్



కరీంనగర్‌లో రూ.4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన

కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సంయుక్తంగా ప్రారంభం

కరీంనగర్ డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని మంత్రుల హామీ

హైదరాబాద్: కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంప్ యార్డ్ అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని, దీనిపై ఎవరూ అనవసర వివాదాలు చేయవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు కొందరు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. మిగతా..2లో

పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు



- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా పరిగి వద్ద అడ్డుకున్న వైనం
- రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా అరెస్టు చేసినట్లు వెల్లడి

హైదరాబాద్: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతున్న నాయకుడిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ

కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీ సమరం..

కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఓపెన్ ఛాలెంజ్!

- డిసెంబర్లో రెండు మూడు రోజుల పాటు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని సీఎం ప్రతిపాదన..
- కాళేశ్వరం, గోదావరి జలాలు, ఎల్నినోపై చర్చకు కేసీఆర్ కుటుంబంతో సహా సభకు రావాలని సవాల్



కొడంగల్ రైతు మేళాలో రేవంత్ సవాల్

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు మరోసారి హాట్‌టాపిక్గా మారింది. ఈ ప్రాజెక్టుపై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధమంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్కు సవాల్ విసిరారు. డిసెంబర్లో రెండు మూడు రోజుల పాటు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కాళేశ్వరం ప్రాజెక్టు, గోదావరి జలాల వినియోగం, ఎల్నినో ప్రభావంపై సమగ్రంగా చర్చించాలని ప్రతిపాదించారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు.

నవంబర్ 7న వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేటలో జరిగిన మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్పో ప్రారంభోత్సవం అనంతరం ప్రగతిశీల రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులు, గోదావరి జలాల వినియోగం, ఎల్నినో ప్రభావంపై మాట్లాడారు. ఈ అంశాలపై అసెంబ్లీలో ప్రత్యేకంగా చర్చించేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. డిసెంబర్లో రెండు రోజుల పాటు చర్చకు అవకాశం కల్పించాలని ప్రతిపాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నుంచి ప్రస్తుత పరిస్థితి వరకు అన్ని విషయాలను సభలో వివరిస్తామని చెప్పారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు కూడా అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని సవాల్ విసిరారు. మిగతా..2లో

ఇక జిల్లాల్లోనే మెరుగైన వైద్యం..

1,616 మంది స్పెషలిస్ట్‌ల నియామకం



★సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థ బలోపేతానికి మంత్రి దామోదర రాజనర్సింహ కీలక ఆదేశాలు జారీ చేశారు.

★ఇక జిల్లాల్లోనే అన్ని రకాల వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

హైదరాబాద్, నవంబర్ 9: సచివాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా..2లో

బంగ్లా కు తిరిగి వెళ్లేందుకు హసీనా ప్లాన్

కొత్త పాస్‌పోర్ట్ కోసం దిల్లీలో దరఖాస్తు

- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా డిసెంబర్‌లో తన స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు.
- రెండేళ్ల తర్వాత బంగ్లాదేశ్ అధికారులతో తొలిసారి అధికారిక సంప్రదింపులు జరిపారు



ఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా డిసెంబర్‌లో తన స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు సిద్ధమవుతోన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా తనకు కొత్త పాస్‌పోర్ట్, జాతీయ గుర్తింపు కార్డు జారీ చేయాలని కోరుతూ దిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. 2024లో ఆగస్టులో బంగ్లాదేశ్‌లో చెలరేగిన తీవ్ర ఆందోళనల కారణంగా 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి హసీనా భారత్‌కు వచ్చారు. రెండేళ్ల తర్వాత బంగ్లాదేశ్ అధికారులతో తొలిసారి అధికారిక సంప్రదింపులు జరిపారు. లండన్‌కు చెందిన మ్యాట్రిక్స్ ఛాంబర్స్‌లోని హసీనా తరపు న్యాయవాదులు దిల్లీలోని బంగ్లాదేశ్ తాత్కాలిక హైకమిషనర్ ప్రీతి రెహ్మాన్‌కు లేఖను సమర్పించారు. ఆమె స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు వీలుగా కొత్త పత్రాలను జారీ చేయాలని ఆ లేఖలో కోరారు. బంగ్లాదేశ్ పౌరురాలిగా ఆమెకున్న హక్కులను, అంతర్జాతీయ మానవ హక్కుల నిబంధనలను ప్రస్తావిస్తూ ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లి అక్కడి కోర్టులో లొంగిపోవాలని హసీనా భావిస్తున్నట్లు సమాచారం. అవసరమైన ప్రక్రియలన్నీ మిగతా..2లో

దేశద్రోహి' ఆరోపణలపై రాహుల్ ఫైర్!- తనతో బహిరంగ చర్చకు రావాలని ప్రధాని మోదీకి సవాల్



★ఎప్రతిపక్షాలపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు.

★ఎప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి బహిరంగ చర్చకు సవాల్ విసిరారు.

ఢిల్లీ :భారత ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకల్లో తనపై, ప్రతిపక్షాలపై చేసిన వ్యాఖ్యలపై మిగతా..2లో

డీలిమిటేషన్ బిల్లు నెగ్గించుకోవడం కోసమే

పార్లమెంట్ ప్రొరోగేషన్ ఆలస్యం"

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రోరోగ్ విషయంలో నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులు గడిచినా ఇంకా సెషన్‌ను ప్రోరోగ్ చేయకపోవడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. మోదీ ప్రభుత్వం, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ప్రమాదకరమైన, వినాశకరమైన డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవడం కోసమే ప్రభుత్వం ఈ జాప్యం చేస్తోందని మండిపడింది. లోక్‌సభలో ఎలాగైనా అక్రమ పద్ధతిలో మూడింట రెండొంతుల మెజారిటీని సంపాదించడానికి అమిత్ షాకు సమయం ఇవ్వడానికే 88 రోజులైనా సెషన్‌ను ప్రోరోగ్ చేయలేదని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.



నాలుగు సార్లు మోదీకి ఖర్గే లేఖ

రాశారు : జైరాం రమేశ్

డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గత ఆరు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీకి నాలుగు సార్లు లేఖలు రాశారని జైరాం రమేశ్ తెలిపారు. అయినా ప్రధాని మోదీ అందుకు మొండిగా నిరాకరిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేసి నేటికి 88 రోజులు గడిచినా, దానిని ఇంకా ప్రోరోగ్ చేయలేదని పేర్కొన్నారు. మిగతా..2లో

లోకేశ్ ఆదేశాలతోనే

వైసీపీ నేతలపై తప్పుడు కేసులు



- గుంటూరు జైల్లో లేళ్ల అప్పిరెడ్డిని ములాఖత్‌లో పరామర్శించిన అంబటి రాంబాబు
- కూటమి సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మాజీ మంత్రి ఆరోపణ
- చిన్న ఘటనను అడ్డం పెట్టుకుని కుట్రపూరితంగా జైలుకు పంపారని మండిపాటు

హైదరాబాద్‌పై కాలుష్య పంజా..

ఢిల్లీతో పోటీపడుతున్న భాగ్యనగరం!

- హైదరాబాద్‌ను వణికిస్తున్న వాయు కాలుష్యం
- ప్రమాదకరంగా 410కి చేరిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- ఐటీ కారిడార్‌లోని పలు ప్రాంతాల్లో అత్యధిక కాలుష్యం
- సాధారణం కంటే నాలుగు రెట్లు పెరిగిన పీఎం 2.5 స్థాయిలు
- వాహనాలు, నిర్మాణాలే ప్రధాన సమస్యగా గుర్తింపు

హైదరాబాద్: ఒకప్పుడు ప్రశాంత వాతావరణానికి చిరునామాగా ఉన్న హైదరాబాద్ నగరం ఇప్పుడు వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీని తలపించేలా గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నగరం మొత్తం మీద ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 410గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ స్థాయి కాలుష్యం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. గాలిలోని అతి సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5 స్థాయిలు సురక్షిత పరిమితి అయిన 60 మైక్రోగ్రాములకు బదులుగా 278 మైక్రోగ్రాములుగా నమోదయ్యాయి. అదేవిధంగా పీఎం 10 పరిమితి 100 మైక్రోగ్రాములు కాగా, ప్రస్తుతం 326 మైక్రోగ్రాములుగా ఉంది. ఇది సాధారణం కంటే దాదాపు మూడు నుంచి నాలుగు రెట్లు అధికం. ఈ స్థాయిలో కాలుష్యం కొనసాగితే ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం పడుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత ఉన్నప్పటికీ, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ పరిధిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. డిఫెన్స్ కాలనీలో ఏకంగా 685గా రికార్డయింది. శేరిలింగంపల్లిలో 666, మణికొండలో 602, యాంబియన్స్ ఫోర్ట్‌లో 596, ఎన్‌బీటీ నగర్‌లో 582గా కాలుష్య సూచీ నమోదైంది. ఈ ప్రాంతాలు కాలుష్య హాట్‌స్పాట్‌లుగా మారుతుండటం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో గాలి నాణ్యత ఇంతలా క్షీణించడానికి ప్రధాన కారణాలు పెరిగిన వాహనాల రద్దీ, అదుపులేని నిర్మాణ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ముధూళి, పారిశ్రామిక ఉద్గారాలేనని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో నిరంతరాయంగా సాగే నిర్మాణాలు, వాహనాల రాకపోకలు కాలుష్య తీవ్రతను మరింత పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కాలుష్య మిగతా..2లో



ఉమ్మడి కృష్ణా, గుంటూరులో కూటమి ఆధిపత్యం

వైఎస్సార్‌సీపీకి షాక్



ప్రాదేశిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ప్రభంజనం

అమరావతి : ప్రాదేశిక ఎన్నికల్లో కూటమి కుమ్మేసింది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోనూ ఆ పార్టీల అభ్యర్థులు ప్రభంజనం సృష్టించారు. అత్యధిక స్థానాలను గెలుచుకొని ప్రత్యర్థి పార్టీ గుండెల్లో గుబులు రేకెత్తించారు. మొదటి నుంచి పూర్తి ఆధిపత్యం : రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువైన కృష్ణా జిల్లాలో కూటమి కుమ్మేసింది. ప్రాదేశిక ఎన్నికల్లో మొదటి నుంచి పూర్తి ఆధిపత్యం కనబరిచింది. జిల్లాలో మొత్తం 26 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా 24 స్థానాల్లో జయ కేతనం ఎగురవేసింది. టీడీపీ 19స్థానాల్లో విజయం సాధించగా జనసేన 4, బీజేపీ ఒక స్థానంలో సత్తా చాటాయి. ప్రతిపక్ష వైఎస్సార్సీపీ ఒక్క స్థానానికే పరిమితమైంది. గన్నవరంలో మాత్రమే గెలిచింది. మొవ్వలో ఇతరులు విజయం సాధించారు. అవనిగడ్డలో కూటమి అభ్యర్థి విక్కుర్తి జయలక్ష్మీ 10 వేల 996 ఓట్ల అత్యధిక మెజార్టీతో మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌పై కాలుష్య పంజా..
ఢిల్లీతో పోటీపడుతున్న భాగ్యనగరం!

నియంత్రణ చర్యలు చేపట్టాలని పౌరులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు. రోడ్లను నీటితో శుభ్రపరచడం, నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవడం, వాహన కాలుష్య తనిఖీలను కఠినతరం చేయడం వంటివి వెంటనే ప్రారంభించాలని సూచిస్తున్నారు. లేకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీ లాగా గ్యాస్ ఛాంబర్‌గా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

లోకేశ్ ఆదేశాలతోనే వైసీపీ నేతలపై తప్పుడు కేసులు

అమరావతి: కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... ఇందులో భాగంగానే వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గుంటూరు జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డైమండ్ బాబు ములాఖత్ ద్వారా పరామర్శించారు. అనంతరం జైలు వెలుపల అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. ప్రశాంతంగా ఉండే గుంటూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం దుష్ట సంప్రదాయాలకు తెరతీసిందని అంబటి విమర్శించారు. "ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బస్సులో నుంచి వెంగళాయపాలెం బ్యాలెట్ బాక్స్‌ను కిందకు ఎందుకు దించారు? ఓ చిన్న ఘటనను అడ్డంపెట్టుకుని కేసు నమోదు చేయడం అత్యంత దుర్మార్గం. ఎలాగైనా సరే అప్పిరెడ్డిని జైల్లో పెట్టాలనే ఉద్దేశంతో లోకేశ్, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కుట్ర పన్నారు" అని అంబటి ఆరోపించారు. చురుగ్గా పనిచేస్తున్న వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని జైళ్లకు పంపే కుట్రలు జరుగుతున్నాయని, అయితే ఇలాంటి చర్యలకు పార్టీ నేతలు ఎవరూ భయపడబోరని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సు తరలింపు వివాదంలో విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో నవంబర్ 6న పోలీసులు అప్పిరెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

ఇక జిల్లాల్లోనే మెరుగైన వైద్యం..
1,616 మంది స్పెషలిస్ట్‌ల నియామకం

ప్రతి జిల్లాలో డీసీహెచ్ఎస్ కార్యాలయాల ఏర్పాటుపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా.. సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థ బలోపేతానికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇక జిల్లాల్లోనే అన్ని రకాల వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకాలతో పాటు అవసరమైన నర్సులు, టెక్నీషియన్ల నియామకాలు కూడా చేపట్టినట్లు తెలిపారు. 30, 50, 100 పడకల ఆసుపత్రులకు వేర్వేరు వైద్య సేవల ప్రణాళికను రూపొందించాలని మంత్రి సూచించారు. ప్రతి ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్య సేవలు, ఆధునిక పరికరాలు, దయాగ్రస్టిక్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఐపీహెచ్ఎస్ ప్రమాణాలకు అనుగుణంగా ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల పనితీరు, వైద్య సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. చిన్న చిన్న వైద్య సమస్యలకూ హైదరాబాద్‌కు వెళ్లే పరిస్థితి తగ్గించడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు

నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలోని బహార్‌పేట్ చౌరస్తా వద్ద పోలీసులు పట్నం నరేందర్‌రెడ్డి వాహనాన్ని అడ్డుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన కోస్గిలో మరణించిన ఓ బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యగానే నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ అరెస్టుతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసు వాహనాన్ని చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "పరామర్శించేందుకు వెళుతున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. ప్రజల, కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగుతుంది. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు. మరోవైపు, పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా ఖండించారు. ప్రతిపక్ష నేతలను అకారణంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పార్టీ నేతలు స్పష్టం చేశారు.

దేశద్రోహి' ఆరోపణలపై రాహుల్ ఫైర్!- తనతో
బహిరంగ చర్చకు రావాలని ప్రధాని మోదీకి సవాల్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. తమపై చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు రావాలని మోదీకి సోమవారం మరోసారి సవాల్ విసిరారు. ప్రధానికి గతంలో తాను విసిరిన సవాల్‌కు ఇంకా అలానే ఉందన్నారు. దీపావళి వేడుకల సందర్భంగా ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను భద్రతా సిబ్బంది నమ్మడం లేదని వారి ముఖ కవళికలు స్పష్టం చేశాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు రాహుల్ గాంధీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. కాగా, ఆదివారం ప్రధాని మోదీ బస్తర్‌లో భద్రతా సిబ్బందితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రతిపక్షాలు దేశద్రోహులు, విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారాయంటూ ఆరోపించారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం ఫైర్ అయ్యారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే
అభివృద్ధి సాధ్యం: బండి సంజయ్

కాంట్రాక్టర్లను భయపెడితే పనులు కావని, కరీంనగర్ పేరును సర్వనాశనం చేయాలని చూసే నీచ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు ఊరుకోరని, పనులను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య ఇప్పటిది కాదని, దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజా సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎర్రకోటపై ఉగ్రదాడి- 300పైగా ఉగ్రవాదులు అరెస్టు

ఎర్రకోట ఉగ్రదాడి జరిగి ఏడాది పూర్తయిన వేళ దేశవ్యాప్తంగా భద్రతా దళాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. భవిష్యత్తులో ఇలాంటి దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. దేశ రాజధాని దిల్లీలో ఎర్రకోట పేలుడు జరిగి ఓ ఏడాది గడిచిన నేపథ్యంలో కేంద్ర భద్రతా సంస్థలు దేశవ్యాప్తంగా నిఘాను కట్టుదిట్టం చేశాయి. భవిష్యత్తులో ఇలాంటి దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. గడిచిన ఏడాది కాలంలో సరిహద్దు అవతల నుంచి సాగుతున్న ఉగ్రవాద నెట్‌వర్క్‌లపై భద్రతా దళాలు భారీ దాడులు జరిపాయి. వీటిల్లో 300 మందికి పైగా ఉగ్రవాద ఆపరేటివ్‌లను అరెస్ట్ చేయగా, విదేశాల్లో తలదాచుకున్న 73 మంది మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులను భారతదేశానికి రప్పించారు. ఎర్రకోట పేలుడుతో ఇలాంటి దాడులను నివారించడానికి కేంద్ర నిఘా సంస్థలు ఒక విధానాన్ని రూపొందించాయి. ఈ ఆలోచనతోనే ఫిబ్రవరి 23న 'ప్రహార్: జాతీయ ఉగ్రవాద నిరోధక విధానం, వ్యూహం'విధానాన్ని ప్రవేశపెట్టింది. ఉగ్రవాదం పట్ల జీరో టాలరెన్స్ విధానాన్ని ఉంటుందని 2026 సెప్టెంబర్ లో జరిగిన రాష్ట్ర డీజీపీలు, కేంద్ర ఏజెన్సీ అధిపతుల ఉన్నత స్థాయి సమావేశంలో స్పష్టం చేసింది. ఈ 'ప్రహార్' వ్యూహంలో భాగంగానే పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతు ఉన్న 'షహజాద్ భట్టి నెట్‌వర్క్' పై దేశవ్యాప్తంగా దాడులు చేసి 100కు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దాదాపు 300 మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేశారు. ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తులు ఉన్న హ్యాండ్ గ్రెనేడ్‌లు, అక్రమ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. అనంతరం సెప్టెంబర్ 26న చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద ఎన్‌బీఎన్ (రాదీచీ) ను ఉగ్రవాద సంస్థగా కేంద్రం ప్రకటించింది.

విదేశాల నుంచి 73 మంది డిపోర్టేషన్

అటు ఉగ్రవాదులకు విదేశీ ఆశ్రయాలు లభించకుండా దౌత్యపరమైన చర్యలను కేంద్రం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రత్యేక 'ఎక్స్‌ట్రాడిషన్ పోర్టల్'ను ప్రారంభించింది. దీనివల్ల గడిచిన ఏడాది కాలంలో విదేశాల నుంచి 73 మంది కీలక ఉగ్రవాదులను భారత్‌కు రప్పించగలిగారు. మరోవైపు బాంబుల తయారీకి వాడే అమ్మోనియం నైట్రేట్ అమ్మకాలపై ఇప్పుడు ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరుగుతున్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. యువతలో వచ్చే ఉగ్ర ఆలోచనల ప్రవర్తన మార్పులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపాయి. "ఎర్రకోట పేలుడు కేసు ప్రత్యేకమైనది. ఎందుకంటే ఇందులో అత్యంత అర్హత కలిగిన నిపుణులు పాలుపంచుకున్నారు. ఇప్పుడు అమ్మోనియం నైట్రేట్, ఇతర పదార్థాల అమ్మకాలపై ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలతో సహా అనేక నిబంధనలు అమల్లో ఉన్నాయి." అని ఓ అధికారి తెలిపారు. అదే సమయంలో కేంద్ర భద్రతా సంస్థలు అనేక ఆపరేషన్లు చేపట్టి తీవ్రవాద మాడ్యూళ్లను విజయవంతంగా నిర్మూలించాయి. జైష్-ఎ-మొహమ్మద్ (జేవీ), లష్కర్-ఎ-తైబా (గామ) వంటి నిషేధిత సంస్థల మద్దతు వ్యవస్థలను దెబ్బతీశాయి. ఖలిస్థాన్ అనుకూల శక్తుల (గ్రాఖజు)పై తీసుకున్న చర్యలు, బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్, ఖలిస్థాన్ జిందాబాద్ ఫోర్స్ వంటి సంస్థల నెట్‌వర్క్ వ్యూహాలను నిర్వీర్యం చేశాయి. దీనివల్ల సరిహద్దుల గుండా జరిగే ఆయుధాల స్మగ్లింగ్‌కు అంతరాయం కలగడంతో పాటు, కీలకమైన వ్యక్తులను అరెస్టు చేశాయి. బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్రవాద ముప్పుల నివారణను కూడా ముమ్మరం చేశాయి. అసోం, బంగాల్, త్రిపుర, తమిళనాడు,

ఉమ్మడి కృష్ణా, గుంటూరులో కూటమి ఆధిపత్యం - వైఎస్సార్‌సీపీకి షాక్

మొదటి పేజి తరువాయి

జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. అత్యల్పంగా గన్నవరం జడ్పీటీసీ వైఎస్సార్సీపీ అభ్యర్థి అనగాని రవి 64 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. సత్తాచాటిన కూటమి అభ్యర్థులు : ఇక ఎంపీటీసీ ఫలితాల్లో కూటమి అభ్యర్థులే సత్తాచాటారు. జిల్లాలో మొత్తం 352 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 9 ఏకగ్రీవం అయ్యాయి. ఇందులో టీడీపీ 6, జనసేన 3 చోట్ల విజయం సాధించాయి. మిగిలిన 343 స్థానాలకు ఎన్నికలు జరగ్గా అత్యధికంగా టీడీపీ 202 స్థానాల్లో విజయకేతనం ఎగరేసింది. ఇక జనసేన అభ్యర్థులు 64, భాజపా 4స్థానాల్లో గెలుపొందారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులు 62 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకున్నారు. ఇతరులు 10స్థానాల్లో విజయం సాధించారు. కూటమి ప్రభంజనం : గుంటూరు జిల్లాలో కూటమి ప్రభంజనం కొనసాగింది. జిల్లా జడ్పీ పీఠం టీడీపీ పరమైంది. మొత్తం 13 జెడ్పీటీసీల్లో 11చోట్ల కూటమి అభ్యర్థులు గెలుపొందారు. టీడీపీకి చెందిన 9 మంది అభ్యర్థులు విజయం సాధించారు. జనసేన 2, వైఎస్సార్సీపీ 2 స్థానాల్లో విజయం సాధించాయి. ఛైర్ పర్సన్ స్థానం ఎస్సీ మహిళకు రిజర్వు కావడం జిల్లాలోని 2 ఎస్సీ మహిళా రిజర్వ్ సీట్లలో టీడీపీ అభ్యర్థులు గెలుపొందటంతో ఆ పార్టీ వారికే పదవి దక్కనుంది. గుంటూరు జిల్లాలో స్పష్టమైన ఆధిక్యం : ఎంపీటీసీ ఎన్నికల్లోనూ కూటమి ప్రభంజనం సృష్టించింది. 200 ఎంపీటీసీలకు గాను 7 ముందుగానే ఏకగ్రీవమయ్యాయి. ఎన్నికలు జరిగిన 193 స్థానాల్లో 122చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. జనసేన అభ్యర్థులు 34 స్థానాల్లో వైఎస్సార్సీపీ 31, స్వతంత్రులు 5, బీజేపీ 1 చోట విజయం సాధించారు. ఏకగ్రీవాలతో కలిసి మొత్తంగా కూటమి 164 ఎంపీటీసీ స్థానాలు కూటమి వశమయ్యాయి. స్వతంత్రుల్లో ముగ్గురు టీడీపీ, ఇద్దరు జనసేన రెబల్స్ కావటంతో వారు కూడా ఆయా మండలాల్లో కూటమిలో చేరే అవకాశముంది. మొత్తంగా కూటమి గుంటూరు జిల్లాలో స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. కూటమి క్లీన్ స్వీప్ : మార్కాపురం జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం 21 జడ్పీటీసీ స్థానాలుండగా అన్నింటిలోనూ విజయం సాధించారు. టీడీపీ అభ్యర్థులు 17 స్థానాల్లో , జనసేన 3, బీజేపీ 1 స్థానంలో గెలుపొందింది. ఇక ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అత్యధిక స్థానాలు గెలుచుకుంది. 57 స్థానాల్లో టీడీపీ 41, జనసేన 2, వైఎస్సార్సీపీ 14 స్థానాల్లో గెలుపొందాయి. బాపట్ల జిల్లాలోనూ అత్యధిక స్థానాలు కూటమి కైవసం చేసుకోగా చాలాచోట్ల వైఎస్సార్సీపీ అడ్రస్ గల్లంతైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనూ కూటమి మార్క్ స్పష్టంగా కనిపించింది. వైఎస్సార్సీపీ ఉనికి నామమాత్రానికే పరిమితమైంది. నెల్లూరు జిల్లాలో కూటమి ఆధిపత్యం కొనసాగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో పోరు ఏకపక్షంగా సాగింది. జిల్లాలో మొత్తం 35 స్థానాలు ఉండగా 5 ఏకగ్రీవాలు అయ్యాయి.

డీలిమిటేషన్ బిల్లు నెగ్గించుకోవడం కోసమే- పార్లమెంట్ ప్రోరోగేషన్ ఆలస్యం"

మొదటి పేజి తరువాయి

భారత పార్లమెంటరీ విధానాలపై ప్రామాణిక గ్రంథమైన 'కౌల్ అండ్ శక్ధేర్' 8వ సంచికలోని 192వ పేజీలో లోక్‌సభ నిరవధిక వాయిదాకు, సమావేశాల ప్రోరోగ్‌కు మధ్య సాధారణంగా 2-4 రోజుల వ్యవధి ఉంటుందని వెల్లడించారు. కానీ అదే పేజీలోని ఫుట్ నోట్ 53లో సెషన్ ప్రోరోగ్ గరిష్ఠ వ్యవధి 28 రోజులుగా ఉందని, అది కూడా 2015 నాటి వర్షాకాల సమావేశాలకు సంబంధించినదని స్పష్టం చేశారు. 2024లో విడుదలైన ఈ పుస్తకానికి ప్రధాని మోదీ ప్రత్యేక సందేశం కూడా పంపారని గుర్తు చేశారు.

'అప్పట్లో ప్రత్యేక పరిస్థితుల కారణంగా సభ ప్రోరోగ్ కాలేదు'

2008 (యూపీఏ ప్రభుత్వం)లో కూడా రికార్డు స్థాయిలో 87 రోజుల పాటు సభను రద్దు చేయకుండా ఉంచారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇటీవలే లేఖ రాయడంపైనా జైరాం రమేశ్ స్పందించారు. "2008లో ప్రత్యేక పరిస్థితుల కారణంగా అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే 87 రోజుల పాటు సెషన్ ప్రోరోగ్ కాలేదు. అయినప్పటికీ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు లెక్క ప్రకారం చూస్తే ఈ రోజు (సోమవారం) ఒక కొత్త రికార్డు నమోదైంది. 2008తో సహా గతంలాగా కాకుండా లోక్‌సభలో అక్రమ పద్ధతిలో మూడింట రెండొంతుల మెజారిటీని ఎలాగోలా సాధించి ప్రమాదకరమైన, వినాశకరమైన డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవడానికి కేంద్ర హోం మంత్రికి సమయం ఇవ్వడానికే ఈ రికార్డును నెలకొల్పారు. గతంలో 2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రతిపక్షాల ఐక్యత కారణంగా ఈ బిల్లు విషయంలో ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమిత్ షా దుష్ట పన్నాగాలను విపక్షాలు సునాయాసంగా ఓడించాయి. మరోసారి అమిత్ షా బుల్డోజర్ ఎత్తుగడలను అడ్డుకుంటాం" అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు.

పార్లమెంట్ ప్రోరోగ్ కాకపోవడంలో రికార్డ్

కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13న ముగిశాయి. సోమవారం నాటికి పార్లమెంట్ ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులైనా, ఇంకా సెషన్ 'ప్రోరోగ్'



కాలేదు. దీంతో 2008 నాటి 87 రోజుల పాత రికార్డు బద్దలైంది. అయితే ఒకవేళ ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను పొడిగించినా లేదా ప్రత్యేక సెషన్‌ను ఏర్పాటు చేసినా కనీసం రెండు రోజుల ముందు నోటీసు ఇవ్వాలి. ఒకవేళ కొత్తగా సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటే కనీసం 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. ఏదైనా సభను నిరవధికంగా వాయిదా వేసిన తర్వాత ఎంత కాలంలోపు దానికి అధికారికంగా ప్రోరోగ్ ప్రకటించాలో అనే విషయం గురించి రాజ్యాంగంలో ఎటువంటి ప్రస్తావన లేదు.

అభివృద్ధికి దక్కిన ఆమోదం ఈ విజయం - అందరికీ కృతజ్ఞతలు

మొదటి పేజి తరువాయి

పోలిస్తే ఆదరణ పెరిగిందని వివరించారు. స్థానిక ఎన్నికల్లో కూటమికి, వైఎస్సార్సీపీకి మధ్య ఓట్ల శాతంలో 25.34 శాతం వ్యత్యాసం ఉందన్నారు. పట్టణాల్లో ఎన్డీఏకు 59.9 శాతం, వైఎస్సార్సీపీకి 34.3 శాతం ఓట్లు వచ్చాయని, కూటమి స్ట్రైక్ రేట్ 94 శాతంగా ఉందని వివరించారు.జడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్డీఏ 57.6 శాతం, వైఎస్సార్సీపీ 39.7 శాతం ఓట్లు సాధించాయని, కూటమి స్ట్రైక్ రేట్ 87.5 శాతంగా నమోదైందని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టణాల్లో కూటమి, వైఎస్సార్సీపీ మధ్య ఓట్ల శాతం వ్యత్యాసం 25.60 శాతం కాగా గ్రామీణ ప్రాంతాల్లో 17.9 శాతంగా ఉందన్నారు. మొత్తం 9,818 ఎంపీటీసీ స్థానాలకు గానూ కూటమి 7,803 స్థానాలను గెలుచుకుందని, రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మండల అధ్యక్ష స్థానాలను దక్కించుకుందని వెల్లడించారు.ఆ జిల్లాల్లో వైఎస్సార్సీపీ ఖాతా తెరవలేదు : పట్టణాల్లో ఎన్డీఏకు 65.7 శాతం, వైఎస్సార్సీపీకి 27.42 శాతం పోస్టల్ బ్యాలెట్లు రాగా, పరిషత్ ఎన్నికల్లో కూటమికి 62.83 శాతం, వైఎస్సార్సీపీకి 31.46 శాతం వచ్చాయని వివరించారు. మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గానూ కూటమి 575 స్థానాలను గెలుచుకుందని, 28 జిల్లాలకు 27 జిల్లాల్లో అధికృత సాధించిందని చంద్రబాబు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాత్రమే వైఎస్సార్సీపీ కూటమి కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకుందని, ఏడు జిల్లాల్లో వైఎస్సార్సీపీకి ఒక్క జడ్పీటీసీ స్థానం కూడా దక్కలేదని వివరించారు. అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, మార్కాపురం, పల్నాడు, పశ్చిమ గోదావరి, విశాఖ జిల్లాల్లో వైఎస్సార్సీపీ ఖాతా తెరవలేదని వెల్లడించారు.పెట్టుబడులను ఆకర్షించేలా ఎస్ఐపీబీ, కేబినెట్ సమావేశాల ద్వారా వేగంగా అనుమతులు ఇచ్చామని, వివిధ శాఖల ప్రగతి నివేదికలను కూడా ప్రజల ముందు ఉంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాయలసీమను అభివృద్ధి సీమగా మార్చేలా నీటిని అందించడంతో పాటు పరిశ్రమలను తీసుకొచ్చామని, సూపర్ ఎల్‌నినో వంటి తీవ్ర కరవు పరిస్థితుల్లోనూ ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కరవుతో పాటు కోస్తాంధ్రలో తుపాన్ల వంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా, సాంకేతికత సాయంతో ముందస్తు అంచనాలు వేసి హెచ్చరికలు జారీ చేశామని వివరించారు." స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించాం. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా



నిలిచాం. అందుకే ఎన్నికల్లో ప్రజలు కూటమికి అండగా నిలిచారు. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా కూటమికి ప్రజలు మద్దతు పలికారు. అభివృద్ధి, సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన గౌరవమే ఈ ఎన్నికల ఫలితాలు. ఉద్యోగులు కూడా కూటమి వైపే ఉన్నారనడానికి పోస్టల్ బ్యాలెట్ ఫలితాలే నిదర్శనం. 2024 సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే కూటమికి ప్రజాదరణ పెరిగిందని ఓట్ల శాతం స్పష్టం చేస్తోంది. కూటమికి మూడున్నర శాతం ఓట్లు పెరగ్గా వైఎస్సార్సీపీకి ఆరున్నర శాతం ఓట్లు తగ్గాయి. రెండున్నరేళ్ల పాలన తర్వాత ప్రజల స్పందనకు ఈ ఫలితాలు నిదర్శనం. మంచి రాజకీయాలు సుపరిపాలనకు నాంది పలుకుతాయన్న నమ్మకం మరోసారి రుజువైంది." - చంద్రబాబు, తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి అభ్యర్థులకు డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత : టీడీపీ తరఫున మేయర్లు, ఛైర్‌పర్సన్లుగా గెలిచిన 70 మందిలో 55 మంది డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగినవారని చంద్రబాబు తెలిపారు. వీరిలో 42 మంది మహిళలు ఉండగా 44 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందినవారని చెప్పారు. టీడీపీ గెలిచిన పది మేయర్ పదవుల్లో ఎనిమిది మంది మహిళలే ఉన్నారని, రాజకీయాల్లో తాము చేసిన ప్రయోగాలు మంచి ఫలితాలనిచ్చాయని అన్నారు. ఈ నాయకత్వం మరో 30 ఏళ్లకు సరిపోయేలా భవిష్యత్ నాయకులను అందిస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు.పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించి, 100 స్థానాలకు గానూ 94 చోట్ల జయకేతనం ఎగురవేసి 82 శాతం వార్డులను కైవసం చేసుకుందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు వెల్లడించారు. మొత్తం 3,941 వార్డుల్లో 3,233 స్థానాలను గెలుచుకున్నామని, 13 మేయర్ పదవులకు గానూ 12, 87 ఛైర్‌పర్సన్ పదవులకు గానూ 82 దక్కించుకున్నామని తెలిపారు. టీడీపీ 70, జనసేన 20, బీజేపీ 4 చొప్పున మేయర్, ఛైర్‌పర్సన్ పదవులు సాధించాయని వివరించారు. 100 పట్టణ స్థానిక సంస్థల్లో 95 చోట్ల కౌన్సిల్ మెజారిటీ సాధించామని, 16 పట్టణ స్థానిక సంస్థల్లో అన్ని వార్డులనూ కూటమి గెలుచుకుందని చెప్పారు. అనంతపురం మేయర్ ఓడిపోయినా కార్పొరేటర్లలో కూటమి బలం ఎక్కువగా ఉందన్నారు.కడప జిల్లాలో రౌడీ రాజకీయం అంతమైంది : విశాఖలో 2,47,817, విజయవాడలో 1,30,872, గుంటూరులో 96,294 ఓట్ల మెజారిటీ సాధించామని వెల్లడించారు. వైఎస్సార్సీపీ 100 పట్టణ స్థానిక సంస్థలకు గానూ కేవలం నాలుగు చోట్లే గెలిచిందని, 13 మేయర్ పదవుల్లో ఒక్కటి మాత్రమే దక్కించుకుందని చంద్రబాబు తెలిపారు. మొత్తం 3,941 వార్డుల్లో 558 స్థానాలకే పరిమితమైందని, 22 పట్టణ స్థానిక సంస్థల్లో ఒక్క వార్డును కూడా గెలుచుకోలేకపోయిందని చెప్పారు. పులివెందులలో కూటమి 13,875 ఓట్ల మెజారిటీతో ఛైర్‌పర్సన్ పదవిని, 40 వార్డులకు గానూ 37 వార్డులను గెలుచుకుందని వెల్లడించారు. ప్రజాస్వామ్యబద్ధంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరగడం వల్లే ఈ ఫలితాలు వచ్చాయని, కడప జిల్లాలో రౌడీ రాజకీయం అంతమైందని, అక్కడి తొమ్మిది పట్టణ స్థానిక సంస్థలూ కూటమి ఖాతాలో చేరాయని వ్యాఖ్యానించారు.28 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం : ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయనడానికి యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో ఏపీ సాధించిన స్థానమే నిదర్శనమని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. 2026 సూచీలో 28 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. జీవన ప్రమాణాలతో పాటు సామాజిక, ఆర్థిక భద్రత, మౌలి

రోడ్డుకు అడ్డంగా ట్రాన్స్ఫార్మర్స్

- ఇబ్బందులు పడుతున్న గ్రామ వాసులు అధికారులు స్పందించాలని మనవి

మఠంపల్లి మండలం ప్రతినిధి తుంగం వీరయ్య నవంబర్ 9 (ప్రజా న్యూస్ నెట్ వర్క్):

మఠంపల్లి మండలంలో అవిరేనుకుంట గ్రామం ఎంట్రన్స్ వద్ద రైల్వే బ్రిడ్జి కింద నుండి వెళ్లే మార్గంలో దారికి అడ్డంగా ట్రాన్స్ఫార్మర్ ఉండి రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది. ఈ గ్రామంలో రైతులు ఉండడం వలన ఏవైనా ట్రాక్టర్లు లోడుతో వెళ్లాలన్న, కల్టివేటర్ వేసుకు వెళ్లాలన్న ట్రాన్స్ఫార్ కి తగిలి ప్రమాదం జరిగే పరిస్థితి ఉంది మరియు ముఖ్యంగా పిల్లలు స్కూల్ కి వెళ్ళి వచ్చేప్పుడు ఏం జరుగుతుందో అని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.దీనిని తొలగించి పక్కకు జరపాలని అవిరేణిగుంట తండా గ్రామ సర్పంచ్ తేజ నాయక్ రైల్వేకు సంబంధించిన కాంట్రాక్టర్ మోహన్ రెడ్డికి పలుమార్లు చెప్పిన కూడా వారు పట్టించుకోకుండా ఉంటున్నారు. ఏదో ఒక ప్రమాదం జరిగే వరకూ ఈ రైల్వే వారు వేచి చూస్తారేమో అని గ్రామ వాసులు వ్యక్తపరుస్తున్నారు ఈ ట్రాన్స్ఫార్మర్ ఇలా ఉండడం






వలన గ్రామ ప్రజలు చాలా భయాందోళనలకు గురవుతున్నారు.ఆది కాక గ్రామానికి వెళ్ళే రోడ్ల పరిస్థితి మారి గుంగలతో దారుణంగా ఉన్నాయి రోడ్లను కూడా అధికారులు గుర్తించి మరమత్తులు చేసి అదేవిధంగా అక్కడ ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని వెంటనే తొలగించాలని గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు బానోతు రమేష్ బీజేపీ మండల ఉపాధ్యక్షులు తెలియచేశారు.

ఈనెల 16వ తేదీ నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు కార్తీక మాస సోమవారాలు...

సోమశిల శివాలయం ప్రధాన అర్చకులు అన్నవరపు రామకృష్ణ శర్మ

అనంతసాగరం నవంబర్ 9 ప్రజాన్యూస్ నెట్ వర్క్, రిపోర్టర్. యు. ప్రవీణ్ కుమార్

జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర ఆలయంలో ఈనెల 16వ తేదీ నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు కార్తీక మాస సోమవారాలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు అన్నవరపు రామకృష్ణ శర్మ పేర్కొన్నారు. సోమవారం ప్రధానార్చకులు రామకృష్ణ శర్మ మాట్లాడుతూ శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర ఆలయంలో మొదటి కార్తీక మాస సోమవారం 16వ తేదీ, రెండవ కార్తీక మాస సోమవారం 23వ తేదీ, 24వ తేదీ కార్తీక పౌర్ణమి, 30వ తేదీ మూడవ కార్తీక మాస సోమవారం, డిసెంబర్ 7వ తేదీ నాలుగవ కార్తీక మాస సోమవారం జరుగుతాయని తెలిపారు. మొత్తం నాలుగు కార్తీక మాస సోమవారాలు, కార్తీక పౌర్ణమి వరకు జరుగుతాయని చెప్పారు. 24వ తేదీ కార్తీక



పౌర్ణమి పురస్కరించుకొని కామాక్షమ్మ అమ్మవారికి చందన అలంకారము, జ్వాలా తోరణం పూజలు జరుగుతాయని అన్నారు. మూడవ కార్తీక మాస సోమవారం శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర స్వామికి పూలంగి సేవ, పుష్పలంకరణము పూజలు జరుగుతాయని అన్నారు. నాలుగవ కార్తీక మాస సోమవారం శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర స్వామి ప్రత్యేక పూజలు జరుగుతాయని అన్నారు. ప్రతి కార్తీక మాస సోమవారాలలో అర్చనలు, రుద్రాభిషేకం పూజలు జరుగుతాయని అన్నారు. జిల్లాలోని భక్తులు పినాకిని నది స్థానం ఆచరించి ఉపవాస దీక్షను ఆచరిస్తూ కార్తీక మాస దీపాలను స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో శివ కేశవ నామము జపిస్తూ కార్తీక మాస దీక్షను సంపూర్ణం చేసుకోవాల్సిందిగా అన్నారు. శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర ఆలయ వంశపార ధర్మకర్తలు ఉప్పల సోమ సుందర మూర్తి, ఉప్పల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వాహఅధికారి ప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో కార్తీకమాస సోమవారాలు జరుగుతాయని వివరించారు.

ఉమ్మడి చిలుకానగర్ డివిజన్లో డ్రైనేజీ మరియు వాటర్ పైప్ లైన్ల కొరకు నూతన ప్రతిపాదన

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 09 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్లో జిఎం సంతోష్ మరియు డీజీఎం లు మరియు వివిధ డివిజన్లకు సంబంధించిన మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో వాటర్ పైప్ లైన్ల కొరకు మరియు డ్రైనేజ్ నూతన పైప్లైన్ల కొరకు సమీక్ష సమావేశం నిర్వహించారు ఉమ్మడి చిలుక నగర్ డివిజన్ కి సంబంధించిన ప్రతిపాదనలు చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి అందజేయడం జరిగింది.ఉమ్మడి చిల్కానగర్ డివిజన్ నూతన డ్రైనేజీ మరియు వాటర్ పైపులైన్ల ప్రతిపాదనలు లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశంలో చర్చించారు. ఉమ్మడి చిల్కానగర్ డివిజన్ కి సంబంధించిన చిలుకానగర్ మరియు బీరప్ప గడ్డ ప్రాంతానికి సంబంధించిన నూతన డ్రైనేజీ పైపులైన్లు మరియు వాటర్ పైప్లైన్ల కొరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో



కలిసి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అందజేశారు చిలుక నగర్ డివిజన్ లో.చిలికానగర్ గుట్ట పైన మార్కండేయ టెంపుల్ ఎదురు గల్లీలో.కుమ్మరి కుంటలో.నవోదయ కమ్యూనిటీ హాల్ పక్కన వీధిలో.మల్లికార్జున్ నగర్ అవుట్ లెట్ కొరకు. పీర్ల కొట్టం నుండి మల్లికార్జున్ నగర్ అవుట్లెట్ కొరకు.చిల్కానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో.మహిళా భవన్ వెనుకాల వీధిలో నూతన సేవరేజ్ పైప్ లైన్ కొరకు అదేవిధంగా.బీరప్ప గడ్డ డివిజన్ శివరేజ్ పైప్ లైన్ కొరకు.కళ్యాణపురి లో చెన్నయ్య వీధిలో శివరేజ్ పైప్లైన్ కొరకు.విశాతత్ ఎంక్లేవ్



లో.రాఘవేందర్ నగర్ కాలనీలో.కళ్యాణ్పురి మర్రిచెట్టు ప్రాంతంలో.బాలాజీ ఎంక్లేవ్ రమణన్న వీధిలో.శ్రీనగర్ కాలనీలోని పలు వీధుల్లో నూతన సేవరేజ్ పైప్ లైన్ కొరకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అధికారులకు ఆదేశించడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కొక్కొండ జగన్, జల్లి మోహన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, రామాంజనేయులు, ఏండి షఫీ, అబ్బు బాయ్, మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రతి వార్డుకు రూ.5 లక్షల అభివృద్ధి నిధులు!

- హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు మంత్రి ఉత్తమ్ వరం!

- వార్డుల వారీగా సమస్యల గుర్తింపు.. అభివృద్ధి పనులకు ప్రాధాన్యం!

హుజూర్‌నగర్ మండలం, నవంబర్ 09, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :

హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లోని ప్రతి వార్డులో అభివృద్ధి పనుల చేపట్టేందుకు రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో రెండు మున్సిపాలిటీల పాలకవర్గాలతో నిర్వహించిన సమావేశంలో పట్టణాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, మౌలిక వసతులపై మంత్రి సమీక్షించారు. ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ముఖ్యంగా వార్డుల్లో అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి, కేటాయించే నిధులను ప్రజలకు ఉపయోగపడే పనులకే వినియోగించాలని స్పష్టం చేశారు. పట్టణాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా వార్డు స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి వార్డుకు రూ.5 లక్షల నిధుల కేటాయింపు ప్రకటనతో హుజూర్‌నగర్, నేరేడుచర్ల పట్టణాల్లో అభివృద్ధి పనులకు ఊతం లభించనుంది.



దీపావళిని పురస్కరించుకొని మున్సిపల్ కార్మికులకు వస్త్రాల పంపిణీ



హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 09 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ . మాజీ ఎంపీపీ, బీజేపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ కార్మికుల వస్త్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.దీపావళి పండుగతో అందరి ఇళ్లలో చీకట్లు తొలగిపోయి, వెలుగులు వెల్లివిరియాలని, ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్మికులకు మరియు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సేవా కార్యక్రమం నిర్వహించిన చంద్రశేఖర్ యాదవ్ నీ అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గోపు రమణారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ మురళి యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి ప్రజావాణికి ఏడు వినతులు!

- ప్రజా సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ!

- వినతులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఎంపీడీవో ఆదేశం!

మఠంపల్లి మండలం, నవంబర్ 09, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :మఠంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఏడు వినతులు అందాయి. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ సమర్పించిన దరఖాస్తులను ఎంపీడీవో కృష్ణవేణి స్వీకరించారు. ఈ



సందర్భంగా వినతుల్లో పేర్కొన్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ సమస్యలకు సకాలంలో పరిష్కారం లభించేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రజావాణి కార్యక్రమం కీలకంగా ఉంటుందని, ప్రజలు తమ సమస్యలను ఈ వేదిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు.

రోడ్డుపైకి ఒరిగిన విద్యుత్ స్తంభం..

ఎప్పుడు కూలుతుందో!

- ఏ క్షణంలోనైనా విరిగిపడే ప్రమాదం.. ప్రజల్లో ఆందోళన!

- ప్రమాదం జరిగాక స్పందిస్తారా? విద్యుత్ అధికారులకు స్థానికుల ప్రశ్న!

మఠంపల్లి మండలం, నవంబర్ 09, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం గ్రామ శివారులో ప్రధాన విద్యుత్ లైన్ స్తంభం రోడ్డువైపు ప్రమాదకరంగా ఒరిగిపోయింది. ఏ క్షణంలో కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో అటుగా రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే



స్తంభం రోడ్డువైపు వాలిపోవడంతో వాహనాలు వెళ్లే సమయంలో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. విద్యుత్ లైన్ స్తంభం కూలిన తర్వాత స్పందిస్తారా? ముందుగానే ప్రమాదాన్ని గుర్తించి చర్యలు తీసుకోరా? అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి స్తంభాన్ని సరిచేసి, ప్రమాదం జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అందోల్‌జోగిపేటలో ఘనంగా దీపావళి వేడుకలు

దీపాల వెలుగులు, టపాసుల సందడితో పండుగ శోభ.



(ప్రజా న్యూస్ నవంబర్ 09 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)అందోల్‌జోగిపేట

ప్రాంతాల్లో ప్రజలు దీపావళి పండుగను అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. పట్టణంలోని ఇళ్లు, దుకాణాలు, వీధులు రంగురంగుల విద్యుద్దీపాలు, మట్టి ప్రమిదల వెలుగులతో కళకళలాడాయి.సాయంత్రం వేళ మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేసి, దీపాలు వెలిగించి లక్ష్మీపూజలు నిర్వహించారు. చిన్నారులు, యువకులు టపాసులు కాలుస్తూ సంబరాల్లో మునిగిపోయారు. బంధుమిత్రులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చీకట్లను పారదోలి వెలుగులు నింపే ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు తీసుకురావాలని ప్రజలు ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్. నవంబర్.9 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు... దీపావళి పండుగ పర్వదిన సందర్భంగా పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..అదే విధంగా పలు శుభ కార్యక్రమాల్లో, అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలల్లో పాల్గొనాలని పలువు ఆహ్వానించారు..

ఎన్నికలు ఫ్రీ అండ్ ఫెయిర్‌గా జరిగాయనడం విడ్డూరం : మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు



ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల తీరుపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా (ఫ్రీ అండ్ ఫెయిర్) నిర్వహించామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఆక్షేపించారు.“స్థానిక సంస్థల ఎన్నికలను ఫ్రీ అండ్ ఫెయిర్ గా నిర్వహించామని సీఎం చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉంది. అసలు ఇలాంటి ఎన్నికలు గతంలో చూడలేదు. భవిష్యత్‌లో కూడా చూడము. చంద్రబాబు ఓ మాఫియా డాన్ మాదిరిగా వ్యవహరించి ఎన్నికలను నిర్వహించి.. ఇప్పుడు ఫ్రీ అండ్ ఫెయిర్‌గా ఎన్నికలు నిర్వహించామని చెప్పడం సిగ్గుచేటు“ అని సుధాకర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాలను ప్రత్యేకంగా టార్గెట్ చేసి మరీ అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

చదివితే ఉద్యోగం ఖాయమనే రోజులు పోయాయా? చైనా ఉదాహరణతో భారత యువతకు వెంబు హెచ్చరిక



చదువుకుంటే మంచి ఉద్యోగం.. ఉద్యోగం వస్తే స్థిరమైన జీవితం.. ఇదే ఇప్పటివరకు యువతకు చెబుతున్న మాట. కానీ మారుతున్న పరిస్థితులు ఈ నమ్మకాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఆటోమేషన్ కారణంగా సంప్రదాయ ఉద్యోగాలకు సవాళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చైనాలో నిరుద్యోగ సమస్యను ప్రస్తావిస్తూ జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు కీలక వ్యాఖ్యలు చేశారు. యువత ఉద్యోగాలపైనే ఆధారపడకుండా వ్యాపారాలు, స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు.చైనాలో యువత నిరుద్యోగ సమస్యపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో జరుగుతున్న చర్చకు వెంబు స్పందించారు. దశాబ్దాలుగా అక్కడి యువతకు ఒక భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. బాగా చదివితే మంచి ఉద్యోగం వస్తుందని, తల్లిదండ్రుల కంటే మెరుగైన జీవితం గడపవచ్చని నమ్మించారని గుర్తుచేశారు. అయితే ఆ భరోసా ఇప్పుడు క్రమంగా దెబ్బతింటోందన్నారు.ప్రపంచానికి తయారీ కేంద్రంగా ఉన్న చైనా.. అనేక రంగాల్లో సాంకేతికంగా అభివృద్ధి సాధించిందని వెంబు పేర్కొన్నారు. ఏటా 1.2 లక్షల కోట్ల డాలర్ల సరుకుల వాణిజ్య మిగులును నమోదు చేస్తున్నప్పటికీ.. పట్టభద్రులైన యువతకు తగిన ఉద్యోగాలు కల్పించలేకపోతోందని వివరించారు. చైనాలో 20-24 ఏళ్ల వయసున్న నిరుద్యోగుల్లో దాదాపు 70 శాతం మంది యూనివర్సిటీ డిగ్రీలు పొందినవారేనని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా విద్యా, ఆర్థిక వ్యవస్థలు స్థిరమైన జీతం వచ్చే ఉద్యోగాల కోసమే యువతను సిద్ధం చేస్తున్నాయని వెంబు అన్నారు. అయితే ఆటోమేషన్, ఏఐ కారణంగా అలాంటి ఉద్యోగాలకే ముప్పు పెరుగుతోందని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు.ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే వ్యాపారవేత్తల సంఖ్య పెరగాలని, స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇవ్వాలని వెంబు సూచించారు. అమెరికాలోనూ 20వ శతాబ్దం మధ్యకాలానికి ముందు చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఆధారంగా నిలిచాయని గుర్తుచేశారు. భారీ సంస్థల్లో స్థిరమైన జీతాల ఉద్యోగాలు ఆధిపత్యం చెలాయించడం ఇటీవలి పరిణామమేనని పేర్కొన్నారు. ఈ మార్పులను గుర్తించి భారత విధాన నిర్ణేతలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

జవఅంబం 2027। తెలంగాణలో జనగణనకు నోటిఫికేషన్ జారీ.. తేదీలు ఇవే



జవఅంబం 2027। రాష్ట్రంలో జనగణన నిర్వహణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. తెలంగాణలో జనగణన -2027 నిర్వహణకు తేదీలు ఖరారు చేసింది. జనవరి 25వ తేదీ నుంచి జనగణన మొదలు కానుంది.జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఇంటింటి జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. జనవరి 10 నుంచి 24వ తేదీ వరకు ప్రజలు స్వయంగా (స్వీయ జనగణన) తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.అనంతరం మార్చి 1 నుంచి 5వ తేదీ వరకు రివిజనల్ రౌండ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలు ప్రామాణిక తేదీగా నిర్ణయించి జీవో ఎంఎస్ నెం.155 జారీ చేసింది. కేంద్రం నోటిఫికేషన్ ఇవ్వగా దానికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

జాతీయ పోలీస్ క్రీడల్లో హుజూర్‌నగర్ కానిస్టేబుల్ లావణ్య సేత్తా!

- తెలంగాణ మహిళా వాలీబాల్ జట్టుకు లావణ్య ఎంపిక.. తమిళనాడులో జాతీయ పోటీలు!

- లావణ్యకు ఎస్పీ నరసింహ ఘన సన్మానం.. సీఐ చరమంద రాజు ఆధ్వర్యంలో అభినందనలు!







హుజూర్‌నగర్ మండలం, నవంబర్ 09, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :

హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కె.లావణ్య జాతీయస్థాయి ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో మహిళా వాలీబాల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

వచ్చే నెల తమిళనాడు వేదికగా జరగనున్న ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో తెలంగాణ పోలీస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. పోలీస్ శాఖలో విధి నిర్వహణ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూనే క్రీడారంగంలోనూ తన ప్రతిభను నిరూపించుకుని జాతీయస్థాయికి ఎదగడం హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కే కాకుండా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచింది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన లావణ్యను జిల్లా ఎస్పీ కె. నరసింహ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె క్రీడా ప్రతిభను ప్రశంసిస్తూ జాతీయస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రదర్శన కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి, పోలీస్ శాఖకు పతకం సాధించి పెట్టాలని ఆకాంక్షించారు. అదేవిధంగా హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ చరమంద రాజు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది లావణ్యను ఘనంగా అభినందించారు. విధులు, క్రీడలు రెండింటినీ సమన్వయం చేసుకుంటూ జాతీయస్థాయికి చేరుకోవడం ఆమె కృషి, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. ఒకవైపు ప్రజల రక్షణ కోసం పోలీస్ విధులు నిర్వహిస్తూ, మరోవైపు క్రీడా మైదానంలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేరుకున్న లావణ్య విజయం తోటి సిబ్బందికి స్ఫూర్తినిస్తోంది. జాతీయస్థాయి పోటీల్లోనూ విజయకేతనం ఎగురవేసి జిల్లా పోలీస్ శాఖకు మరింత గుర్తింపు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

చౌటపల్లి ప్రధాన రహదారిపై భారీ గుంత!

- నడిరోడ్డులో ప్రమాదకరంగా మారిన గుంత.. వాహనదారుల అవస్థలు!

- రాత్రివేళ కనిపించకపోతే ప్రమాదం తప్పదా? అధికారుల స్పందన ఏదీ?

మఠంపల్లి మండలం, నవంబర్ 09, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :

మఠంపల్లి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామ నడిబొడ్డున ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంత వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ఇరుకైన రహదారిపై నడుమనే పెద్ద గుంత ఉండటంతో పగటిపూట కూడా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతను తప్పించుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రివేళ సరైన వెలుతురు లేక గుంత కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై ఇలాంటి పరిస్థితి కొనసాగడం ప్రజలకు ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి గుంతను వెంటనే పూడ్చడంతో పాటు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.





బడ్జెట్ వివరాలు ఇవ్వకుండా కౌన్సిల్ సమావేశమా?

- పూర్తి లెక్కలు అందించాకే ప్రత్యేక సమావేశం నిర్వహించాలి!

- మున్సిపల్ కమిషనర్‌కు కౌన్సిలర్ల వినతిపత్రం!

హుజూర్‌నగర్ మండలం, నవంబర్ 09, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో నవంబర్ 10న నిర్వహించనున్న ప్రత్యేక కౌన్సిల్ సమావేశానికి ముందు జనరల్ ఫండ్, క్యాపిటల్ ఫండ్‌లకు సంబంధించిన పూర్తి బడ్జెట్ వివరాలు అందించాలని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో చర్చించనున్న నిధుల ఆదాయ, వ్యయాల వివరాలు ఇప్పటివరకు తమకు అందించలేదని కౌన్సిలర్లు తెలిపారు. పూర్తి లెక్కలు తెలియకుండా కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. ముందుగా జనరల్ ఫండ్, క్యాపిటల్ ఫండ్‌లకు సంబంధించిన వివరాలను లిఖితపూర్వకంగా అందించాలని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించుకునేందుకు కనీసం ఒకటి లేదా రెండు రోజుల సమయం ఇవ్వాలని కోరారు. బడ్జెట్ వివరాలు పరిశీలించిన తర్వాతే ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని స్పష్టం చేశారు. వివరాలు అందించకుండా హడావుడిగా సమావేశం నిర్వహించడాన్ని అంగీకరించబోమని కౌన్సిలర్లు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.



జిల్లాల్లోనే పూర్తి వైద్య సేవలు అందించడమే లక్ష్యం

: మంత్రి దామోదర రాజనర్సింహ

తెలంగాణలో సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది. ప్రజలు చిన్న సమస్యలకు కూడా రాజధాని హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేకుండా, జిల్లాల్లోనే కార్పొరేట్ స్థాయి పూర్తి వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల్లో సేవల నాణ్యత, పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) కార్యాలయాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు. రాష్ట్ర స్థాయి డైరెక్టరేట్ నుంచి జిల్లా స్థాయి వరకు స్పష్టమైన పాలనా బాధ్యతలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్సీ), ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దామోదర రాజనర్సింహ ఆదేశించారు. రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మౌలిక వసతుల లోపాలు, సిబ్బంది కొరత వంటి సమస్యలను జిల్లా స్థాయిలోనే ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని సూచించారు.వైద్య సేవల విస్తరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకాలతో పాటు అవసరమైన నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల నియామక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన చికిత్సను చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.



పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే విజయాన్ని సాధించాలి

: యనమల రాజేష్ , చింతంనీడి అబ్బాయి

కూటమి నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలి.. పొత్తు ధర్మాన్ని పాటించాలని కోరారు





తుని, నవంబర్ 9 ప్రజా న్యూస్ నెట్వర్క్:

పరిషత్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఎమ్మెల్యే యనమల దివ్య నాయకత్వానికి నిదర్శనమని టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్ అన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలను సాధించేలా పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన తేటగుంట క్యాంప్ కార్యాలయంలో తుని, తొండంగి మండలాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా యనమల రాజేష్ మాట్లాడుతూ.. రెండున్నరేళ్లుగా ఎమ్మెల్యే యనమల దివ్య అందిస్తున్న సుపరిపాలనకు మద్దతుగా నియోజకవర్గ ప్రజలు కూటమి అభ్యర్థులను ఏకపక్షంగా గెలిపించారని తెలిపారు. అభివృద్ధిని కోరుకుంటున్న ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు స్ఫూర్తితో రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ శతశాతం ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక కూటమి నాయకులు పొత్తు ధర్మాన్ని పాటిస్తే తెలుగుదేశం పార్టీ నాయకత్వం కూడా దానిని గౌరవించి సముచిత స్థానం కల్పిస్తుందని రాజేష్ స్పష్టం చేశారు. భాగస్వామ్య పక్షాలు పరస్పర అవగాహనతో వ్యవహరించాలని, ఒంటెత్తు నిర్ణయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరి కవ్వింపులకూ తాము తలొగ్గబోమని పేర్కొన్నారు. తుని మండల టీడీపీ అధ్యక్షులు చింతంనీడి అబ్బాయి మాట్లాడుతూ.. పరిషత్ ఎన్నికల ఫలితాలు యనమల దివ్య నాయకత్వ ప్రభావాన్ని చాటాయని అన్నారు. ఈ విజయం ఆమెకే దక్కుతుందని పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చిన నియోజకవర్గ ప్రజలు యనమల దివ్య నాయకత్వానికి మరింత మద్దతు తెలిపారని చెప్పారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను గుర్తించి ప్రజల అవసరాలను పరిష్కరించాలని సూచించారు. తుని జడ్పీటీసీ సభ్యులు వెలుగుల గోపాలకృష్ణ తన విజయానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యే యనమల దివ్యకు బీజేపీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. తొండంగి జడ్పీటీసీ సభ్యులు కోడా వెంకట రమణ కూడా సభలో మాట్లాడారు.

ఆ సభలో సంఘ్‌ను సమర్థించిన ఏకైక వ్యక్తి ఇబ్రహీం

: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి దాదాపు 100 సంవత్సరాలు కావస్తున్నా, స్వయంసేవకులే ఇప్పటికీ సంస్థకు అసలైన గుర్తింపు అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో పునరుద్ధరించిన నాగ్‌పూర్ నాగరిక్ సహకారి బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియాన్ని ఈరోజు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోహన్ భగవత్ ప్రసంగించారు.
ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా, నిస్వార్థంగా సమాజ శ్రేయస్సు కోసం పనిచేసేవారే ప్రచారకులని మోహన్ భగవత్ తెలిపారు. ప్రచారకుడికి సంఘమే సర్వస్వమని స్పష్టం చేశారు. 1930లలో ఆర్ఎస్ఎస్‌పై తొలిసారి నిషేధం విధించేందుకు జరిగిన ప్రయత్నం నాటి చారిత్రక ఘట్టాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఆ రోజుల్లో సెంట్రల్ ప్రావిన్స్ అసెంబ్లీలో సంఘ్‌పై నిషేధం విధించే ప్రయత్నం జరిగినప్పుడు, సభలో ఆర్ఎస్ఎస్‌ను సమర్థించేందుకు స్వయంసేవకులు గానీ, భావజాల మద్దతుదారులు గానీ ఎవరూ లేరని మోహన్ భగవత్ చెప్పారు. అయితే, ఆ సమయంలో 'ఇబ్రహీం' అనే వ్యక్తి మాత్రమే ఆర్ఎస్ఎస్‌కు అనుకూలంగా మాట్లాడారని వెల్లడించారు. సంఘ్ మతతత్వ సంస్థ కాదని, దానిని నిషేధించకూడదని ఇబ్రహీం సభలో వాదించారని తెలిపారు."ఆ సందర్భంలో ఇబ్రహీం మాట్లాడుతూ హిందుస్థాన్‌ను 'హిందూ రాష్ట్రం' అని పిలిచే వారిని మానసిక ఆసుపత్రికి పంపాలని నేను భావిస్తాను. నాకు డాక్టర్ హెడ్గేవార్ తెలుసు. ఆయన మానసిక సమస్యలు ఉన్న వ్యక్తి కాదు, ఎంతో మంచి వ్యక్తి. కాబట్టి సంఘ్ మతతత్వ సంస్థ కాజాలదు" అని వాదించినట్లు భగవత్ పేర్కొన్నారు.

పాయకరావుపేట అభివృద్ధికి కృషి చేస్తా: శ్రీరంగం భ్రమరేశ్వరి

- తన గెలుపునకు సహకరించిన కూటమి నేతలు, కార్యకర్తలు, మండల ప్రజలకు కృతజ్ఞతలు



పాయకరావుపేట, నవంబర్ 9 ప్రజా న్యూస్ నెట్వర్క్:

పాయకరావుపేట జెడ్పీటీసీగా తనను గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శ్రీరంగం భ్రమరేశ్వరి తెలిపారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై విశ్వాసంతో ఓట్లు వేసిన ప్రజలు బాధ్యతను అప్పగించారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. జెడ్పీటీసీగా విజయం సాధించిన అనంతరం ఆమె నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తన విజయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తనకు అండగా నిలిచి, విజయానికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, పార్లమెంట్ సభ్యుడు సి.ఎం. రమేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన గెలుపు కోసం నిరంతరం శ్రమించిన కూటమి నాయకులు, కార్యకర్తల సహకారాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారి కృషిని మరువలేనని, తన విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. పాయకరావుపేట మండలంలోని తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండల అభివృద్ధికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తన విజయం తర్వాత వచ్చిన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరి జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు.

మేకపాటి సొంతూరులోనూ టీడీపీ గెలిచింది

: ఆనం రామనారాయణరెడ్డి



స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను వైసీపీ నేతలు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. ఈరోజు నెల్లూరులో పర్యటించిన ఆయన పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ఆత్మకూరు ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారని హర్షం వ్యక్తం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల కంటే ఇప్పుడు అన్ని ప్రాంతాల్లోనూ కూటమి పార్టీల ఓట్ల మెజార్టీ గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.వైసీపీకి కంచుకోటగా భావించే మేకపాటి కుటుంబ సొంత గ్రామంలో సైతం తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిందని మంత్రి ఆనం గుర్తుచేశారు. ఈ ఫలితాన్ని బట్టి ఎన్నికలు ఎంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయో స్పష్టమవుతోందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గడిచిన రెండున్నరేళ్ల కాలంలో గతంలో ఎన్నడూ చూడని రీతిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు పెద్దఎత్తున అమలయ్యాయని తెలిపారు.ఇటీవల రాజకీయాల్లోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయని మంత్రి వ్యాఖ్యానించారు. తన రాజకీయ జీవితంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ఎప్పుడూ నిరాశ చెందలేదని, ప్రజల నిర్ణయాన్ని గౌరవంగా స్వీకరించామని చెప్పారు. అయితే వైసీపీ నేతలకు మాత్రం ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఏమాత్రం గౌరవం లేదని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు.

ప్రజాస్వామ్యం వెల్లివిరిస్తే ఎలా ఉంటుందో
కడప జిల్లా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి
: చంద్రబాబు

- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయో నిరూపితమైందన్న చంద్రబాబు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 58.9 శాతం ఓట్లతో కూటమి చారిత్రక విజయం - వంద పట్టణ స్థానిక సంస్థల్లో 94 చోట్ల పాగా వేసిన కూటమి పార్టీలు
- 28 జిల్లాల్లో 27 జెడ్పీలను గెలుచుకుని గ్రామీణ ప్రాంతాల్లోనూ తిరుగులేని ఆధిపత్యం
- మేయర్లు, చైర్‌పర్సన్లలో మహిళలకు 60 శాతం, వెనుకబడిన వర్గాలకు 62.9 శాతం ప్రాతినిధ్యం

ప్రజాస్వామ్యబద్ధంగా, అత్యంత స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజా తీర్పు ఏ విధంగా ఉంటుందో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిరూపించాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎటువంటి భయభ్రాంతులు, ప్రలోభాలు లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, అందుకే కూటమికి ఇంతటి అపూర్వమైన విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు, ఓట్ల సరళి, అభ్యర్థుల ఎంపికలో చూపిన సామాజిక న్యాయాన్ని గణాంకాలతో సహా ముఖ్యమంత్రి సమగ్రంగా విశ్లేషించారు.

పులివెందులలో దశాబ్దాల తర్వాత స్వేచ్ఛా వాయువులు

ప్రజాస్వామ్యం వెల్లివిరిస్తే ఫలితాలు ఎలా ఉంటాయో కడప జిల్లా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖపట్నంలో 2.47 లక్షలు, విజయవాడలో 1.30 లక్షలు, గుంటూరులో 96 వేలకు పైగా మెజారిటీలతో నగరాలు కూటమిని ఆదరించాయన్నారు. ముఖ్యంగా దశాబ్దాల తర్వాత పులివెందులలో ఓటర్లు ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేశారని, ఫలితంగా 13,875 ఓట్ల భారీ మెజారిటీతో మున్సిపల్ చైర్‌పర్సన్ పదవితో పాటు 40 వార్డుల్లో 37 వార్డులను కూటమి కైవసం చేసుకుందని తెలిపారు.
కడప కార్పొరేషన్‌లో 65,588 ఓట్ల ఆధిక్యంతో పాటు 66 వార్డుల్లో 64 స్థానాల్లో కూటమి అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారన్నారు. కడప జిల్లాలోని మొత్తం 9 పట్టణ స్థానిక సంస్థలనూ ప్రజలు కూటమి చేతిలో పెట్టారని, రౌడీ రాజకీయాలకు ప్రజలు శాశ్వతంగా చరమగీతం పాడారని పేర్కొన్నారు.

2024 కంటే పెరిగిన ప్రజాదరణ


పట్టణ, పరిషత్ ఎన్నికల్లో కలిపి కూటమి పార్టీలు (టీడీపీ, జనసేన, బీజేపీ) ఏకంగా 58.9 శాతం ఓట్లను సాధించాయని ముఖ్యమంత్రి తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి 55.3 శాతం ఓట్లు రాగా, తాజా ఎన్నికల్లో అది మరో 3.6 శాతం పెరగడం ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన ఆమోద ముద్ర అని పేర్కొన్నారు. మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ ఓట్ల శాతం 39.81 నుంచి 33.56 శాతానికి పడిపోయిందని, ఆ పార్టీ 6.25 శాతం ఓట్లను కోల్పోయిందని వివరించారు.
కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల శాతంలో ఏకంగా 25.34 శాతం అంతరం ఉందన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో కూటమి 59.9 శాతం ఓట్లతో 94 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేయగా, జెడ్పీటీసీ ఎన్నికల్లో 57.6 శాతం ఓట్లతో 87.5 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం కూటమి ప్రభుత్వానికి పూర్తి మద్దతు పలికారనడానికి పట్టణాల్లో 65.7 శాతం, పరిషత్ ఎన్నికల్లో 62.83 శాతం పోస్టల్ బ్యాలెట్లు కూటమికే రావడమే నిదర్శనమని చెప్పారు.

పల్లె, పట్టణం... అంతటా క్లీన్‌స్వీప్

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 28 జిల్లాలకు గాను 27 జిల్లాల పరిషత్‌లను కూటమి తన ఖాతాలో వేసుకుందని చంద్రబాబు వెల్లడించారు. 659 జెడ్పీటీసీ స్థానాల్లో 575 స్థానాలను గెలుచుకోగా, అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, మార్కాపురం, పల్నాడు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల్లో వైసీపీ ఖాతా కూడా తెరవలేకపోయిందన్నారు. ఎంపీటీసీల్లో మొత్తం 9,818 స్థానాలకు గాను 7,803 స్థానాలను గెలుచుకుని, రాష్ట్రంలో 90 శాతం మండల పరిషత్‌లను దక్కించుకునే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు.
ఇక పట్టణ స్థానిక సంస్థల్లో మొత్తం 100 మేయర్, చైర్‌పర్సన్ స్థానాల్లో కూటమి 94 చోట్ల విజయం సాధించింది. ఇందులో 13 మేయర్ పదవుల్లో 12, 87 చైర్‌పర్సన్ పదవుల్లో 82 దక్కాయి. పార్టీల వారీగా చూస్తే టీడీపీకి 70, జనసేనకు 20, బీజేపీకి 4 స్థానాలు లభించాయి. మొత్తం 3,941 వార్డుల్లో కూటమి 3,233 వార్డులను (82 శాతం) కైవసం చేసుకుంది. వైసీపీ కేవలం 4 మున్సిపాలిటీలకు, 558 వార్డులకే పరిమితమైందని, 22 పట్టణాల్లో ఆ పార్టీకి ఒక్క వార్డు కూడా దక్కలేదని వివరించారు.

సామాజిక న్యాయం - సరికొత్త నాయకత్వం

అధికార వికేంద్రీకరణ, సామాజిక న్యాయంలో కూటమి కొత్త ప్రమాణాలు నెలకొల్పిందని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ నుంచి ఎన్నికైన 70 మంది మేయర్లు, చైర్‌పర్సన్లలో 42 మంది (60 శాతం) మహిళలేనని వివరించారు. పది మేయర్ పదవుల్లో విశాఖ, గుంటూరు, కడప, కర్నూలు, ఒంగోలు సహా ఎనిమిది



నగరాలకు మహిళలే నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు 62.9 శాతం (44 స్థానాలు) ప్రాతినిధ్యం కల్పించామన్నారు.
రాజకీయాల్లోకి యువతను, విద్యావంతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించామని, టీడీపీ మేయర్లు, చైర్‌పర్సన్లలో 78.6 శాతం మంది ఉన్నత విద్యావంతులేనని సీఎం వెల్లడించారు. మేయర్ల సగటు వయసు 39 ఏళ్లు మాత్రమేనని తెలిపారు.
రాజంపేటలో 26 ఏళ్ల డాక్టర్ దొంతం గాయత్రి, మచిలీపట్నంలో 29 ఏళ్ల షేక్ అబ్దుల్ అబీదా, విజయనగరంలో 31 ఏళ్ల అవనాపు భార్గవి, విశాఖలో 32 ఏళ్ల డాక్టర్ ముక్కా శ్రావణి మేయర్లుగా బాధ్యతలు చేపట్టడం యువశక్తికి నిదర్శనమన్నారు. రాజకీయ నేపథ్యం లేని సామాన్యులకు, ఉన్నత విద్యావంతులకు అవకాశం కల్పించడం ద్వారా మరో 30 ఏళ్ల పాటు రాష్ట్రానికి సేవలందించే బలమైన నాయకత్వాన్ని సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

22 ఏళ్ల తర్వాత మళ్లీ అదే టైటిల్..

కమల హాసన్ కొత్త చిత్రం 'సండియార్'

లోకనాయకుడు కమల హాసన్ తన తదుపరి చిత్ర శీర్షికను అధికారికంగా ప్రకటించాడు. ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రానికి 'సండియార్' అనే పేరును ఖరారు చేశారు. నవంబర్ 7న కమల్ పుట్టినరోజును పురస్కరించుకుని, ఆయన నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ శుక్రవారం ఈ ప్రకటన వెలువరించింది.ఈ శీర్షిక వెనుక ఒక ఆసక్తికరమైన చరిత్ర ఉంది. సుమారు 22 ఏళ్ల క్రితం, అంటే 2004లో కమల్ హాసన్ స్వీయ దర్శకత్వంలో విడుదలైన 'విరుమాండి' చిత్రానికి తొలుత 'సండియార్' అనే పేరునే అనుకున్నారు. అయితే, అప్పట్లో కొన్ని వర్గాల నుంచి తలెత్తిన తీవ్ర వ్యతిరేకత, వివాదాల కారణంగా ఆ టైటిల్‌ను 'విరుమాండి'గా మార్చాల్సి వచ్చింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత కమల్ మళ్లీ అదే పేరును తన కొత్త సినిమాకు ఎంపిక చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.చిత్ర బృందం ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. ఇందులో కమల హాసన్ కారు కిటికీలోంచి రివాల్వర్ పట్టుకుని గంభీరంగా కనిపిస్తున్నాడు. కారు డోర్‌పై ఉన్న రక్తపు మరకలను బట్టి చూస్తుంటే, ఇది ఒక క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ అని స్పష్టమవుతోంది.కమల హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. జాతీయ అవార్డు గ్రహీతలు అన్బరివ్ స్టంట్ కొరియోగ్రఫీ నిర్వహిస్తుండగా, సునీల్ కె.ఎస్. సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టాడు.



'రామాయణ'పై రకుల్ ప్రీత్ సింగ్ భావోద్వేగం








బాలీవుడ్ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించిన 'రామాయణ' చిత్రం నవంబర్ 6న విడుదలై మంచి ప్రేక్షకాదరణ పొందుతోంది. ఈ సినిమాలో కీలకమైన శూర్పణఖ పాత్రను నటి రకుల్ ప్రీత్ సింగ్ పోషించారు. తాజాగా ఈ పాత్రలో నటించడంపై తన అనుభవాలను, సంతోషాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

"శూర్పణఖ పాత్ర పోషించడం నా జీవితంలో ఒక ప్రత్యేకమైన ప్రయాణం. భారతీయ సంస్కృతిలో భాగమైన రామాయణాన్ని ఇంత భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరించడం అద్భుతమైన అనుభూతినిచ్చింది" అని రకుల్ పేర్కొన్నారు. ఈ గొప్ప ఆలోచనను కార్యరూపంలో పెట్టిన దర్శకుడు నితీశ్ తివారీ, నిర్మాత నమిత్ మల్హోత్రాకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచానికి భారత్ నుంచి ఓ అద్భుతమైన చిత్రాన్ని అందించాలన్న వారి తపన తనకు స్ఫూర్తినిచ్చిందని వివరించారు.

ఈ సినిమాలో తన సహనటులైన రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, రవిదూబే, కాజల్ అగర్వాల్‌తో పాటు చిత్ర యూనిట్ మొత్తానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా, రోజూ నాలుగు గంటల పాటు శ్రమించి తనను శూర్పణఖగా సిద్ధం చేసిన కాస్ట్యూమ్ బృందాల కృషిని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదని, ఒక భారతీయురాలిగా తాను ఎంతో గర్వపడే క్షణం అని రకుల్ తన పోస్టులో ఉద్వేగంగా రాసుకొచ్చారు.


రహస్యం బయటపెట్టిన భాగ్యశ్రీ.. ఆ టాలెంట్ కూడా ఉందా?



సినీ ఆడియన్స్ కలల రాకుమారిగా.. తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది భాగ్యశ్రీ. అందం, అభినయంతో.. నటనతో ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మ తొలిసారి మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా రవితేజ సరసన హీరోయిన్గా నటించి తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ కింగ్డమ్ చిత్రంలో నటించి.. పర్వాలేదనిపించుకున్న ఈమె.. రామ్ పోతినేని సరసన ఆంధ్ర కింగ్ తాలూకా చిత్రంలో కూడా తన నటనతో ఆకట్టుకుంది. కానీ ఈమెకు మంచి గుర్తింపును అందించింది మాత్రం అఖిల్ లెనిన్ మూవీ అనే చెప్పాలి. ఏకంగా రూ.100 కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది ఈ సినిమా. ఈ సినిమాతో భాగ్యశ్రీ కి మంచి పేరు రావడమే కాకుండా ఇతర భాషల్లో కూడా వరుసగా అవకాశాలు తలుపు తడుతున్నాయి. గ్లామర్ తో కట్టిపడేసిన భాగ్యశ్రీ బోర్సే.. ఇదిలా ఉండగా.. మరొకవైపు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసిన ఈమె.. మరోసారి మరో బెట్ ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఈ గ్లామర్ ఫోజులతో పాటు తనలో దాగి ఉన్న రహస్యాన్ని కూడా అభిమానులతో పంచుకుంది భాగ్యశ్రీ. ముందుగా భాగ్యశ్రీ ధరించిన అవుట్ ఫిట్ విషయానికి వస్తే.. బ్లాక్ హాల్టర్ నెక్ మ్యాక్సీ డ్రెస్ ధరించింది. పొడవైన లాంగ్ మ్యాక్సీ డ్రెస్ కి మధ్యలో తెల్లటి జిగ్జాగ్ ఆకారంలో ఉండేలా కాంట్రాస్ట్ రిక్ రాక్ ట్రిమ్ డిజైన్ ను బోర్డర్ గా అమర్చారు. ఈ వెకేషన్ డ్రెస్ కి తగ్గట్టుగా మెడలో సన్నని లేయర్ బ్లాక్ అండ్ గోల్డ్ చౌకర్ నెక్లెస్ ను ధరించి తన క్యాజువల్ లుక్ ను ఆమె మరింత పర్ఫెక్ట్ గా మార్చుకుంది. కవయిత్రి కూడానా.. ఇక ఈ బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ తో పాటు ఆమె పంచుకున్న రహస్యం అభిమానులను ఒకింత సర్ప్రైజ్ చేసిందని చెప్పాలి. భాగ్యశ్రీ తన అధికారిక ఇంస్టాగ్రామ్ ద్వారా ఈ విధంగా క్యాప్షన్ జోడించింది. "ఒక రహస్యం బయటపెట్టే సమయం వచ్చింది. మీ అందరి నుండి నేను ఇన్ని రోజులు దాచిన ఈ రహస్యాన్ని ఇప్పుడు బయట పెట్టాల్సిన సమయం వచ్చిందని అనుకుంటున్నాను. నాలో నేను ఎప్పుడూ నాలోనే దాచుకున్న ఒక చిన్న భాగం కవిత్వం. నేను కవిత్వం రాస్తాను. నా స్నేహితుల ముందు నన్ను నేను గర్వంగా కవిని అని పిలుచుకుంటాను. జీవితంలోని కష్టకాలంలో సహజంగానే నాలో ఈ భాగాన్ని నేను కనుగొన్నాను కవిత్వం నాకు ప్రశాంతతను ఇచ్చింది.. రాయడం నాకు ప్రశాంతతను ఇచ్చింది. జీవితంలోని అందాలను కనుగొనేలా చేసింది. కవిత్వం రాసేటప్పుడు నన్ను నేను స్వేచ్ఛగా జీవించాలనుకుంటాను. ప్రపంచాన్ని మరిచిపోయి నా హృదయం చెప్పేది వింటూ.. నేను ఎవరో నాకు గుర్తుచేసే ఒక గొప్ప రహస్యం ఇది.. అందుకే బహుశా ఏదో ఒక రోజు ఈ కవయిత్రి తనలోని ఒక భాగాన్ని బయట ప్రపంచంలోకి విడుదల చేస్తుంది. ఏదో ఒక రోజు నేను బయటకు చెప్పలేని ఎన్నో మాటలను మీ ముందుకు తీసుకొస్తాను. అప్పటివరకు ఈ చిన్న కవయిత్రి ఒక వాగ్దానం కోరుతోంది. దయగా, సౌమ్యంగా ఉండమని.. కచ్చితంగా మీ ముందుకు నాలోని టాలెంట్ను తీసుకొస్తాను". అంటూ ఈమె చేసిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నటన, అందమే కాదు ఈమెలో ఒక కవయిత్రి కూడా దాగి ఉందా అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.

గార్జియస్ లుక్ లో అందరినీ తన వైపు తిప్పుకున్న శ్రీలీల.. డ్రెస్ తోనే మాయ చేస్తూ!





డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యాం అంటూ ఇప్పటికే ఎంతోమంది సెలబ్రెటీలు చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ జాబితాలోకి శ్రీ లీలా కూడా చేరారు. సెట్ లో నటిస్తూనే మరొకవైపు కాస్త ఖాళీ సమయం దొరికితే చాలు పుస్తకాలు తిరిగేసింది.ఆ కష్టానికి తగిన ప్రతిఫలం లభించింది. డాక్టర్ పట్టా కూడా అందుకుంది. ఇటు సినిమాలలో అద్భుతమైన నటన కనబరుస్తూ.. అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. అటు తన టాలెంట్ ను కూడా ప్రూవ్ చేసుకుంది. శ్రీ లీల విషయానికి వస్తే.. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ భువన్ గౌడ తీసిన చిత్రాలను సోషల్ మీడియాలో చూసిన డైరెక్టర్ ఏ.పీ.అర్జున్ ఈమెకు తన దర్శకత్వంలో వచ్చిన కిస్ అనే చిత్రంలో అవకాశం ఇచ్చారు. 2019లో వచ్చిన ఈ చిత్రం ద్వారా ఈమె వెండితెరకు పరిచయమైంది. తెలుగులో మాత్రం దర్శకుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన రొమాంటిక్ మ్యూజికల్ ఫిలిం పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఇందులో తన అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అయితే ఈమెకు కమర్షియల్ సక్సెస్ ఇచ్చింది మాత్రం రవితేజ హీరోగా నటించిన ధమాకా మూవీ. ూశ్రీంశీ =ఱఎ – నేచురల్ అందంతో జెన్ ్గని కవ్విస్తున్న డెబ్యూ నటి భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్ట్రార్డినరీ మ్యాన్, గుంటూరు కారం, రాబిన్ హుడ్, మాస్ జాతర, ఉస్తాద్ భగత్ సింగ్ ఇలా ఎన్నో చిత్రాలు చేసింది. కానీ ఈమెకు అనుకున్నంత స్థాయిలో గుర్తింపు రాలేదు. అటు తమిళ్లో పరాశక్తి సినిమాలో కూడా నటించినా.. అది కూడా మెప్పించలేకపోయింది. కానీ పుష్ప 2 చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇకపోతే ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా నటిస్తున్న ధర్మన్ సినిమాలో కీలకపాత్ర పోషిస్తున్న ఈమె.. మరోవైపు బాలీవుడ్ పై దృష్టి సారించింది ఈ ముద్దుగుమ్మ. సినిమాల ద్వారా ఎంత బిజీగా ఉన్నా ఇటు సోషల్ మీడియాలో మాత్రం నిత్యం యాక్టివ్ గా ఉంటుంది శ్రీలీల. అందులో భాగంగానే తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. గార్జియస్ లుక్ లో ఉన్న ఈమె అందం చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించిన సిల్వర్ లెహంగా సెట్ లో కనిపించి మెస్మరైజ్ చేసింది. ఆధునిక హంగులతో , సాంప్రదాయ శైలిని కలగలిపి డిజైన్ చేసిన ఈ సిల్వర్ లెహంగా , చోళీ ఈమె అందాన్ని రెట్టింపు చేసింది. ముఖ్యంగా చోళీ విషయానికి వస్తే షీర్ నెట్ బేస్ పై క్లిష్టమైన హ్యాండ్ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేశారు. భుజాల భాగం నుండి కిందకు వేలాడేలా డిజైన్ చేసిన ముత్యాల టస్సెల్స్ ఈ బ్లౌజ్ కు ప్రత్యేకమైన రాయల్ లుక్ ను అందిస్తున్నాయి.ఇక లెహంగా విషయానికి వస్తే జరీ వర్క్ తో దీనిని డిజైన్ చేశారు. దీపావళి స్పెషల్ ఈవెంట్ లో భాగంగా ఈ అద్భుతమైన ఔట్ఫిట్ ధరించి అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

'అలియాస్ రుక్మిణి' షూటింగ్ పూర్తి.. సరికొత్తగా నితిన్ లుక్



నితిన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా వినోదాత్మక చిత్రం 'అలియాస్ రుక్మిణి' షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. మురళీకాంత్ దేవసోత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ మొత్తం ముగిసినట్లు నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ స్పష్టం చేశారు.ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పిస్తుండగా, యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి ఘంటా నిర్మిస్తున్నారు. "అలియాస్ రుక్మిణి షూటింగ్ పూర్తయింది. మరో 25 రోజుల్లో ఎన్నో చెప్పలేని అందమైన భావోద్వేగాలతో కూడిన ఈ చిత్రాన్ని థియేటర్లలో వేడుకగా జరుపుకుందాం" అని నిర్మాణ సంస్థ పేర్కొంది.దీపావళి పండుగకు ముందు ఈ చిత్రం నుంచి నితిన్ పాత్రకు సంబంధించిన ప్రత్యేక వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో



ఆయన 'యంగ్ కృష్ణ' అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ వీడియోను పంచుకుంటూ, "ప్రతి ప్రేమకథకు ఒక 'ముందు' కథ ఉంటుంది. యంగ్ కృష్ణ.. ఓ కలలు కనే యువకుడు. ఇందులో నన్ను సరికొత్తగా చూస్తారు" అని నితిన్ పేర్కొన్నారు. రుక్మిణి ఆయన జీవితంలోకి రాకముందు కృష్ణ జీవితం ఎలా ఉండేదో ఈ వీడియో ద్వారా పరిచయం చేశారు. ఇందులో రుక్మిణి పాత్రలో ఆఫియా సయ్యద్ కనిపించనున్నారు.గతంలో విడుదలైన ఈ సినిమా టైటిల్ టీజర్ కూడా ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ఆ టీజర్లో నటుడు నాని, దర్శకుడు మురళీ మధ్య జరిగే కథా చర్చ ఆకట్టుకుంది. కృష్ణ కథ అని చెప్పి, రుక్మిణి రాసిన పుస్తకాలను ప్రస్తావించగా.. కుర్చీలో కూర్చుని నిద్రపోతున్న నితిన్ మేల్కొని "రుక్మిణి నా భార్య" అని చెప్పే డైలాగ్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కాన్సెప్ట్ విన్న నాని ఎంతో ఇంప్రెస్ అయ్యి, షూటింగ్ ఎప్పుడు మొదలుపెడదామని ఉత్సాహం చూపించడం టీజర్లో కనిపించింది.ఈ సినిమాకు ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. జోమన్ టి. జాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించగా, విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. సృజన అడుసుమిల్లి ఎడిటర్గా, రేఖ బొగ్గరపు కాస్ట్యూమ్ డిజైనర్గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి రమణ మాధవరం సహ దర్శకత్వం వహించారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 4న వెండితెరపై ప్రేక్షకులను పలకరించనుంది.